RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 97 | పేజీలు : 4 | శుక్రవారం 9 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



భద్రతా వలయంలో ఢిల్లీ!

- అన్ని అపాయింట్‌మెంట్లు రద్దు చేసుకున్న అమిత్ షా..
- సీఈసీకి వ్యతిరేకంగా ప్రతిపక్షాల భారీ నిరసనలకు పిలుపు
- ఢిల్లీలో 20 వేల మంది బలగాలతో కఠిన భద్రతా ఏర్పాట్లు
- 57 మెట్రో స్టేషన్ల మూసివేయాలన్న పోలీసులు.. పలు రైళ్ల సర్వీసులు రద్దు



నందిగ్రామ్‌లో బీజేపీ రికార్డు విజయం

- 1.22 లక్షల ఓట్ల భారీ మెజారిటీ!
- హసిరాణి రథ్‌కు 1,64,427 ఓట్లు
- కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు 41,674 ఓట్లు
- మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పోటీకి దూరం
- సువేందు అధికారి నందిగ్రామ్‌ను వదులుకోవడంతో ఉపఎన్నిక
- ఈ ఫలితంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం



తమిళనాడులో సీఎం విజయ్‌కు బూస్ట్

- రెండు ఉప ఎన్నికల్లోనూ టీవీకే ఘన విజయం!
- మదురాంతకంలో మరగతం కుమరవేల్ 17,554 ఓట్ల మెజారిటీతో విజయం
- ధారాపురంలో 10,196 ఓట్ల మెజారిటీతో గెలిచిన సత్యభామ
- అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి టీవీకేలో చేరడంతో అనివార్యమైన ఉపఎన్నికలు
- 4 నెలలుగా చేసిన పనులకు ప్రజలు ఇచ్చిన మద్దతుగా టీవీకే నేతల అభివర్ణన
- ఈ విజయాలతో విజయ్ ప్రభుత్వానికి రాజకీయంగా ఊరట



ఏపీలో స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్



వైసీపీ పిటిషన్ కొట్టివేత


ఏపీలో స్థానిక ఎన్నికల నిర్వహణకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్

వైసీపీ దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత

ఎస్ఐఆర్ పూర్తయ్యే వరకు వేచి ఉండాలన్న వాదనకు అంగీకరించని కోర్టు

పాత లేదా తాజా ఓటర్ల జాబితాతో ఎన్నికలు నిర్వహించుకోవచ్చని స్పష్టీకరణ

వార్డుల పునర్విభజనతో ఎన్నికలు ఆలస్యం చేయొద్దని వ్యాఖ్య



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఎన్నికలను వాయిదా వేయాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఓటర్ల జాబితా, వార్డుల పునర్విభజన అంశాలపై కీలక స్పష్టత ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణపై ఉత్కంఠకు తెరపడినట్లయింది. ఓటర్ల జాబితాపై విచారణ - మిగతా3లో



బీసీ రిజర్వేషన్లపై వెనక్కి తగ్గేది లేదు

- స్థానిక ఎన్నికల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లకు సుప్రీంకోర్టు బ్రేక్
- ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేసిన సర్వోన్నత న్యాయస్థానం
- 34 శాతం కోటాకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి
- త్వరలో బీసీ గణన పూర్తి చేసి రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వం

అమరావతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రయత్నాలకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించరాదన్న నిబంధనను అధిగమించేందుకు అవసరమైన శాస్త్రీయ సమాచారాన్ని ప్రభుత్వం సమర్పించలేదని - మిగతా3లో

స్థానిక ఎన్నికలు ఆపేందుకు వైసీపీ కుట్ర



- ఎన్నికలు జరగకపోతే రూ. 12,500 కోట్ల కేంద్ర నిధులు ఆగిపోతాయని వెల్లడి
- బీసీలకు 34% రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- గతంలో వైసీపీయే రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని విమర్శ
- ఓటమి భయంతోనే వైసీపీ కోర్టులకు వెళ్లి ఎన్నికలను అడ్డుకుంటోందని వ్యాఖ్య



తెలంగాణలో విద్యుత్ మంటలు..

- అటు ఎల్‌నినో.. ఇటు పెరిగిన డిమాండ్..
- కరెంట్ కొట్లాటలు అనే టాపిక్ రాగానే.. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఠక్కున గుర్తొచ్చేదెంటి.. ఇంకేటి..?
- బషీర్‌బాగ్ ఫైరింగ్ ఎపిసోడ్.
- విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వామపక్షాలు రోడ్డెక్కితే పోలీసులు తుపాకులకు పనిచెప్పారు.
- అప్పటి ప్రభుత్వంపై పడ్డ ఆ తూటా మరక ఇప్పటికీ చెరిగిపోలేదు
- తర్వాత రాష్ట్రం విడిపోయింది. కొత్త ప్రభుత్వం వచ్చింది.. పోయింది.
- పాతికేళ్ల తర్వాత మళ్లీ తెలంగాణలో బషీర్‌బాగ్ ఎపిసోడ్‌ను మెమొరీ బ్యాంక్ నుంచి మళ్లీ బైటికి తీశారు
- ఈసారి కరెంట్ తీగల సబ్జెక్ట్‌లో ఎఫెన్స్ గేమ్ ఆడుతోంది కారు పార్టీ.
- కాంగ్రెస్ పార్టీ ఆడుతున్న డిఫెన్స్ గేమ్ ఏంటి?

హైదరాబాద్

మోటార్లకు మీటర్లు పెడితే ఊరుకునేది లేదని, 24 గంటల కోతల్లేని కరెంట్ ఎక్కడని.. నిన్నమొన్నటిదాకా సోసోగానే కొట్లాడింది కారు పార్టీ. ఇప్పుడు ఫుల్‌టుఫుల్ కరెంట్‌నే మెయిన్ ఎఫైర్‌గా మార్చుకుని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలని చూస్తోంది. ఉత్పత్తి, నిర్వహణా లోపాలు, కోతలు, ప్రైవేటీకరణ ఎత్తుగడలు.. ఇలా అన్ని వైపుల నుంచీ ఎటాక్ షురూ చేసి, విద్యుత్ శాఖనే ఉక్కిరిబిక్కిరి చేయాలన్నది బీఆర్ఎస్ ఆలోచన. కానీ, కరెంట్ మంత్రి భట్టి అంత ఈజీగా ఉక్కిరిబిక్కిరి అయ్యేలా కనిపించడం లేదు. ప్రతిపక్షం తీరును ఎండగడుతూనే, ప్రభుత్వ పక్షాన కావల్సినంత వివరణ ఇచ్చుకుంటున్నారు. సర్కారువారిని ఉక్కపోతకు గురిచేయాల్సిందేనన్న కమిట్‌మెంట్‌ని మాత్రం వదిలిపెట్టడం లేదు బీఆర్ఎస్. అందుకేనేమో, పవర్ సెక్టార్ చుట్టూ స్టేట్‌వైడ్ పొలిటికల్ వార్.. ఇలా హైపర్ టెన్షన్లు పుట్టిస్తోంది. కరెంట్ తీగల చుట్టూ కందిరీగల్లా మూగిననట్టున్నాయి తెలంగాణలో అధికారప్రతిపక్షాలు. మీ పదేళ్లు, మా మూడేళ్లు అంటూ తెలంగాణలో కరెంటు శాఖ - మిగతా3లో

విజయవాడకు విచ్చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- దసరా ఉత్సవాల్లో భాగంగా ఇంద్రకీలాద్రికి రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- అక్టోబర్ 16న అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు
- పది రోజుల పాటు రూ.100, రూ.300, రూ.500 దర్శన టికెట్లు రద్దు





నెలలోగా దరఖాస్తులు క్లియర్

- జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన..
- జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం
- సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి
- దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి

హైదరాబాద్

తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు. ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. - మిగతా3లో



ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?

ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి

రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ

ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటు

శుక్రవారం 9 అక్టోబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

గుమ్మాలా ముందు..... గుమ్మనూరు పల్లె పండుగ..!!

.....అభివృద్దే మంత్రంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

..... పామిడి అభివృద్ధి పనుల్లో....ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.





రాళ్ల సీమ ఇక రత్నాల సీమ..!!



రాయలసీమను రతనాల సీమగా మార్చడమే సీఎం చంద్రబాబు లక్ష్యం.

మడకశిర బ్రాంచ్ కెనాల్ సామర్థ్యం 642 క్యూసెక్కులకు పెంపు

.....రూ.790 కోట్లతో మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులు ప్రారంభించిన మంత్రి సవిత.

పాల్గొన్న... హిందూపురం ఎంపీ భి కే పార్థసారథి.

కూటమి ప్రభుత్వం జోడెద్దుల ప్రయాణం... సంక్షేమం, అభివృద్ధి సమాన పరుగులు.

సోమందేపల్లి అక్టోబర్ 09 సీమ వార్త సాయంత్రం.

రాయలసీమను రతనాల సీమగా మార్చడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం పందిపర్తి గ్రామ సమీపంలో హెచ్ఎన్ఎస్ఎస్ (ఎచీూూ) మడకశిర బ్రాంచ్ కెనాల్ నీటి ప్రవాహ సామర్థ్యాన్ని ప్రస్తుత 408 క్యూసెక్కుల నుంచి 642 క్యూసెక్కులకు పెంచేందుకు రూ.790 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు మంత్రి సవిత, ఎంపీ బీకే పార్థసారథితో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కాంట్రాక్టర్లు కు తెలిపారు. సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ లైనింగ్ పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని, సాగునీటి సదుపాయాల మెరుగుదలతో రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ కారణంగా కియా పరిశ్రమ ఏర్పాటై వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయని గుర్తుచేశారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల కంటే రంగులు వేయడానికే ప్రాధాన్యత ఇచ్చారని మంత్రి విమర్శించారు. గత వైసిపి ఐదు సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం రెండున్నర సంవత్సరంలో జరిగిన అభివృద్ధిపై చర్చకి రావడానికి ఎప్పుడైనా సిద్ధమని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు - మిగతా3లో





కాళ్లపై పడ్డ కనికరించవా...!

బాధితుల పోరాటానికి 3వ రోజు కూడా దక్కని న్యాయం

తాసిల్దార్ తీరుపై సర్వత్ర విమర్శలు



తాడిపత్రి/యాడికి అక్టోబర్ 9 సాయంకాలం (సీమ వార్త):

"కాళ్లపై పడ్డా కనికరించవా అయ్యా... మా భూమి మాకు ఇప్పించండి" అంటూ యాడికి తహసిల్దార్ కార్యాలయం ముందు బాధితులు చేస్తున్న ఆవేదన అందరినీ కలచివేస్తోంది.యాడికి మండలం వేములపాడు గ్రామానికి చెందిన బుచ్చిగాళ్ళ సుంకన్నకు 1974లో ప్రభుత్వం మంజూరు చేసిన డి-పట్టా భూమికి అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష శుక్రవారం మూడవ రోజుకు చేరినా న్యాయం దక్కలేదు.సర్వే నంబర్ 139/ఏ లోని 5 ఎకరాల 19 సెంట్ల భూమికి 54 ఏళ్లుగా రెవెన్యూ హక్కు కలిగి ఉండగా, ప్రస్తుత తహసిల్దార్ తన సామాజిక వర్గానికి చెందిన వారి పేర్లు ఆర్.హెచ్ రికార్డుల్లో ఉన్నాయని సాకు చూపి ఆ భూమిని వారికి కట్టబెట్టాలని చూస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. తహసిల్దార్ తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కాళ్లపై పడి వేడుకున్నా అధికారులు కనికరించలేదని, ఇది దళితుల పట్ల తహసిల్దార్ కక్షపూరిత వైఖరికి నిదర్శనమని ఎంఆర్పీఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకుని న్యాయం చేయకపోతే, యాడికి మండల వ్యాప్తంగా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పీఎస్ ఇంచార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ, మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ, సీనియర్ నాయకులు నరసింహ మాదిగ, సూర్యుడు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాల మౌనం.. తపాలా సేవల ప్రస్థానం...!!

.....-కాలంతో మారినా.. చెదరని తపాలా బంధం.

.....అక్షరాల అనుబంధం నుంచి ఆధునిక సేవల వరకు.

.....నేడు జాతీయ తపాలా దినోత్సవం.



పులివెందుల అక్టోబర్ 9 (సీమ వార్త):

ఒకప్పుడు ఆత్మీయుల క్షేమసమాచారాన్ని తెలుసుకోవాలన్నా.. దూరాన ఉన్న బంధువులకు మనసులోని మాటను చేరవేయాలన్నా.. ప్రేమానురాగాలను అక్షరాల్లో నింపి పంపాలన్నా.. అందరికీ గుర్తుకొచ్చేది తపాలా శాఖే. తెల్లటి కాగితంపై నీలి సిరాతో రాసిన ఉత్తరం కోసం ఎదురుచూసిన రోజులు, ఇంటి ముందు తపాలా బంట్రోతు సైకిల్ గంట వినిపించగానే గుమ్మం వైపు పరుగులు తీసిన జ్ఞాపకాలు నేటికీ అనేకమంది మదిలో చెరగని ముద్రలుగా నిలిచిపోయాయి. కాలం మారింది.. - మిగతా3లో



ఉత్తరాల మౌనం.. తపాలా సేవల ప్రస్థానం...!!



-మొదటిపేజీ తరువాయి

సమాచార వ్యవస్థ రూపురేఖలు మారాయి.. అయినా ప్రజలకు సేవలందించడంలో తపాలా శాఖ తనదైన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉంది.

భావోద్వేగాలకు వారధిగా.. అక్టోబర్ 10న జాతీయ తపాలా దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారతదేశంలో తపాలా సేవల ప్రాధాన్యాన్ని గుర్తుచేసుకోవడంతోపాటు, ప్రజల జీవితాల్లో తపాలా శాఖ పోషిస్తున్న పాత్రను స్మరించుకోవడానికి ఈ రోజు ఒక సందర్భం. అక్టోబర్ 9న ప్రపంచ తపాలా దినోత్సవం జరుపుకుంటే, అక్టోబర్ 10ను భారతదేశంలో జాతీయ తపాలా దినోత్సవంగా పాటిస్తారు.

గతంలో తపాలా శాఖ అనగానే ఉత్తరాలు, మనియార్డర్లు, టెలిగ్రాములు గుర్తుకొచ్చేవి. ఉద్యోగ నియామక పత్రాలు, పరీక్షల హాల్‌టికెట్లు, శుభలేఖలు, పండుగ శుభాకాంక్షలు, ఆత్మీయుల క్షేమసమాచారాలు.. ఇలా ఎన్నో మధురానుభూతులకు తపాలా సేవలు వేదికగా నిలిచాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తపాలా బంట్రోతుకు ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉండేది. ప్రతి ఇంటి చిరునామా తెలిసిన వ్యక్తిగా, సంతోషకరమైన వార్తలతోపాటు విషాద సమాచారాన్ని సైతం చేరవేసే బాధ్యతాయుతమైన సేవకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉండేది.

కాలంతో పోటీపడుతూ..

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో సమాచార మార్పిడిలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్, వాట్సాప్, ఈ-మెయిల్ వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో ఉత్తరాల వినియోగం గణనీయంగా తగ్గింది. ఒకప్పుడు రోజుల తరబడి ఎదురుచూసిన సమాచారం ఇప్పుడు క్షణాల్లో చేరుతోంది. అయినప్పటికీ తపాలా శాఖ తన సేవలను విస్తరించుకుంటూ నూతన అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగుతోంది. స్పీడ్ పోస్ట్, రిజిస్టర్డ్ పోస్టు, పార్శిల్ సేవలు, ఈ-కామర్స్ వస్తువుల పంపిణీ వంటి సేవల ద్వారా ప్రజలకు చేరువవుతోంది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సంప్రదాయ సేవలకు కొత్త రూపునిస్తోంది. ప్రభుత్వ సేవలు, ఆర్థిక లావాదేవీలు, పాదుపు పథకాలు, బీమా సేవల ద్వారా కూడా ప్రజలకు ఉపయోగపడుతోంది.

గ్రామీణ ప్రజలకు నమ్మకమైన సేవలు..భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో తపాలా శాఖ పాత్ర ఎంతో కీలకం. మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు బ్యాంకింగ్, పొదుపు, బీమా, నగదు బదిలీ వంటి సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో తపాలా వ్యవస్థ తోడ్పడుతోంది. ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ వంటి సేవలతో డిజిటల్ ఆర్థిక లావాదేవీలను గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రత్యేకించి వృద్ధులు, పెన్షనర్లు, రైతులు, మహిళలు, మారుమూల ప్రాంతాల ప్రజలకు తపాలా శాఖ అందించే సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి. డిజిటల్ సౌకర్యాలు అందరికీ సమానంగా అందుబాటులో లేని పరిస్థితుల్లో, ప్రజలకు నేరుగా సేవలందించే వ్యవస్థగా తపాలా శాఖ ప్రాధాన్యం కొనసాగుతోంది.

ఉత్తరం వెనుక ఉన్న మధురానుభూతి..

నేటి తరానికి ఉత్తరం రాయడం, తపాలా పెట్టెలో వేయడం వంటి అనుభవాలు అరుదుగా మారిపోయాయి. ఒకప్పుడు ప్రియమైన వారి నుంచి ఉత్తరం వస్తే దానిని పదేపదే చదువుకుంటూ ఆనంద పడేవారు. ఆ ఉత్తరాన్ని భద్రంగా దాచుకుని, ఎన్నో ఏళ్ల తర్వాత కూడా జ్ఞాపకంగా చూసుకునేవారు. అక్షరాల్లో పలికిన ఆప్యాయత, కాగితంపై ఒలికిన భావోద్వేగం, సమాధానం కోసం ఎదురుచూసే ఆత్రుత.. ఇవన్నీ తపాలా వ్యవస్థతో ముడిపడిన మధుర జ్ఞాపకాలు.సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా, ఆత్మీయతను అక్షరాల్లో నింపి పంపే ఉత్తరానికి ఉండే ప్రత్యేకతను మరచిపోలేం. అందుకే తపాలా శాఖ అనేది కేవలం ఉత్తరాలను చేరవేసే వ్యవస్థ మాత్రమే కాదు.. మనుషుల మధ్య అనుబంధాలను పెంపొందించిన ఒక చారిత్రక వారధి.సేవే లక్ష్యంగా.. భవిష్యత్తు వైపు అడుగులు!జాతీయ తపాలా దినోత్సవం సందర్భంగా తపాలా శాఖ అందిస్తున్న సేవలను గుర్తుచేసుకోవడంతోపాటు, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆ శాఖ మరింత ఆధునికంగా, ప్రజలకు చేరువగా ఎదగాల్సిన అవసరం ఉంది. డిజిటల్ సేవల విస్తరణ, వేగవంతమైన పార్శిల్ పంపిణీ, మెరుగైన ఆర్థిక సేవలు, గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతమైన సేవలందించడం వంటి అంశాలు భవిష్యత్తులో కీలకం కానున్నాయి. ఒకప్పుడు మనసులోని మాటను కాగితంపై మోసుకొచ్చిన తపాలా బంట్రోతు.. నేడు ఆధునిక సాంకేతికతతో ప్రజల అవసరాలను చేరవేస్తున్న సేవా ప్రతినిధిగా మారుతున్నాడు. కాలం మారినా, పద్ధతులు మారినా ప్రజలకు చేరువగా ఉండాలనే లక్ష్యం మాత్రం మారలేదు.ఉత్తరాల యుగం నుంచి డిజిటల్ యుగం వరకు సాగుతున్న తపాలా ప్రస్థానం.. భారత ప్రజాజీవనంలో చెరగని అధ్యాయం. నమ్మకానికి చిరునామాగా, సేవకు ప్రతిరూపంగా తపాలా శాఖ మరింత ముందుకు సాగాలని జాతీయ తపాలా దినోత్సవం ఆకాంక్షిస్తోంది.

రాళ్ల సీమ ఇక రత్నాల్ల సీమ..!!





-మొదటిపేజీ తరువాయి

అందించేందుకు కృషి చేస్తోందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని.పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మూడు, నాలుగు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నామని వెల్లడించారు.త్వరలో మండలంలోని పోలేపల్లి నుండి రాచూపల్లి, మరుకుంటపల్లి రోడ్ల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి సవిత తెలిపారు. పందిపర్తి గ్రామం పేరును నందిపర్తిగా మార్చే అంశాన్ని అధికారులతో మాట్లాడి గ్రామ పేరును మారుస్తామని తెలిపారు. వైసీపీ నాయకులు అభివృద్ధి పనులపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, పార్టీ కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

గుమ్మాలా ముందు..... గుమ్మనూరు పల్లె పండుగ..!!

మామిడి అక్టోబర్ 9 సీమ వార్త సాయంత్రం. పామిడి పట్టణం ఆరు మరియు 7వార్డుల నందు పల్లె పండుగ 3.ఓకే కార్యక్రమంలో భాగంగా 10 లక్షల రూపాయలతో నూతన సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరం అయిన సందర్భంగా ఎక్కడ చూసినా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి మంత్రంగా పనిచేయడం జరిగిందని అదేవిధంగా మన నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి వాటిని పూర్తి చేయడం కూడా జరిగిందని కూటమి ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి మారుపేరని ఈ సందర్భంగా తెలియజేశారు...ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఢిల్లీ లో....యువతను పక్కదారి పట్టించే ఆందోళనలు.

ఢిల్లీ ఘటనలను ఖండించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడి కుర్తి హరి.

హిందూపురం అక్టోబర్ 9 సీమ వార్త సాయంత్రం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ గురించి కాంగ్రెస్ చేస్తున్న ఆందోళనలు భారతదేశ రాజ్యాంగ బద్ద సంస్థలపై బురద చల్లి రాజకీయ కుట్ర జరుగుతోందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికుర్తి హరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం హిందూపురంలో మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుకోవడానికి, , బాంగ్లాదేశ్ పౌరులకు కూడా భారత్ లో ఓటు హక్కు కల్పించడానికి ఉన్నట్లుంది. తప్పుడు ఆలోచనలతో సర్ మంటలపై చలి కాచుకోవడమే ఈ ఆందోళనల ముఖ్య ఉద్దేశమన్నారు.రాజ్యాంగ బద్ద సంస్థలను రాజకీయాల్లోకి లాగుతాం, దేశాన్ని అస్థిర పరుస్తాం, రాహుల్ గాంధీ అవ్వ ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కినట్లుగా ఇప్పుడు ఓటు చోరీ పేరుతో రాహుల్ గాంధీ ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా ను రాజకీయాల్లోకి లాగి రాజ్యాంగాన్ని రాజ్యాంగ బద్ద సంస్థలను తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడాని చేస్తున్న ఆందోళనలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. సర్ ప్రక్రియ లో చనిపోయిన వారివి, రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నవి, పర్మనెంటుగా షిఫ్ట్ అయినవారి ఓట్లను తొలగించి ఓటరు లిస్టును అప్డేట్ చేస్తున ప్రక్రియ మాత్రమే. సర్ ను బీజేపీ క్రొత్తగా తెచ్చింది కాదు. ఇది ఓటర్ లిస్ట్ ను అప్డేట్ చేసే ఒక ప్రక్రియ మాత్రమే. సర్ జవహర్ లాల్ ప్రధానిగా ఉన్నప్పుడు 3 సార్లు (1952, 1957, 1961), లాల్ బహదూర్ శాస్త్రి / ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 2 సార్లు , రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఒక సారి, పి.వి. నరసింహా రావు ప్రధానిగా ఉన్నప్పుడు ఒక సారి,అటల్ బిహారీ వాజపేయి గారు ప్రధానిగా ఉన్నప్పుడు ఒకసారి నిర్వహించినారు. మరి ఇది ఏదో భారత రాజ్యాంగాన్ని, ఎన్నికల వ్యవస్థను చేతిలోకి తీసుకొని, దుర్వినియోగ పరుస్తున్నట్లు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేసి యువతను ప్రక్కదోవ పట్టిస్తున్నారు.ఓటు చోరీ విషయానికి వస్తే, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ఓట్లను చోరీ చేసి జవహర్ లాల్ ప్రధాని అయ్యారు, రాహుల్ గాంధీ తల్లి సోనియా గాంధీ భారత దేశ పౌరసత్వం పొందడానికి ముందే 1980లో ఓటు నమోదు చేసుకొని ఓటు చోరీ చేసినారు మరి అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే కదా అధికారంలో ఉండేది. సర్ ప్రక్రియను తయారు చేసింది ప్రభుత్వ అధికారులు మరియు రాజకీయ పార్టీల కలిసి సర్ ను నిర్వహిస్తారు. దొంగే దొంగ దిన అన్నట్లు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆందోళనలు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా సర్ ప్రక్రియ



నడుస్తోంది. మరి ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు చోరికి పాల్పడుతూ ఉందా. అభివృద్ధి వైపు దూసుకెళ్తున్న భారత దేశానికి కావలసింది యువతను తప్పుదారి పట్టించే ఆందోళనలు కాదు, ప్రతిపక్ష నాయకునిగా దేశ అభివృద్ధికి కావలసిన సూచనలు, యువతను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడానికి కావలసిన ఆలోచనలు చేయాకనిరాజకీయ వేత్తలు, మేధావులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం
జేసీ అష్మిత్ రెడ్డి ప్రజా దర్బార్ కు విశేష స్పందన



తాడిపత్రి అక్టోబర్ 09 సాయంకాలం (సీమ వార్త): ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా తాడిపత్రి శాసనసభ్యుడు జేసీ అష్మిత్ రెడ్డి శుక్రవారం తాడిపత్రి పట్టణం సంజీవ్ నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను ఎమ్మెల్యే కి విన్నవించుకున్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే , ప్రతి అర్జీని స్వయంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి సమస్యకు సత్వర పరిష్కారం చూపేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం ద్వారా ప్రజా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు , కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

సాగు భూములకు...సాగు పట్టాలి ఇవ్వాలి.

...11 న కదిరిలో జరిగే సదస్సు ను విజయవంతం చేయండి.

నార్సింపల్లిలో కరపత్రాలు విడుదల చేసిన... వ్యవసాయ కార్మిక సంఘం.



గోరంట్ల అక్టోబర్ 9 సీమ వార్త సాయంత్రం. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు సాగు చేసుకుంటున్న భూములకు సాగు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 11న కదిరిలో నిర్వహిస్తున్న సదస్సును విజయవంతం చేయాలని మండలంలోని నార్జింపల్లి గ్రామంలో నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కదిరిలో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయండి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సత్య సాయి జిల్లా అధ్యక్షులు బాలస్వామి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సత్యసాయి జిల్లా కదిరిలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయండి 11 10 2026 ఆదివారం జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సదస్సు జయప్రదం చేయాలని అదే విధంగా గ్రామీణ ప్రాంతాల సాగు చేసుకున్న భూములకు సాగు పట్టాలి ఇవ్వాలని గ్రామీణ కష్టజీవులకు భూ పంపిణీ చేయాలని పేదలకు అన్యాయం చేసే అసైన్మెంట్ భూముల భూపదలాయింపు చట్ట సవరణను రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిదంగా కొనసాగించాలని వి బి జి రామ్ పథకాన్ని రద్దు చేయాలని ?200 రోజులు పందినాలు 600 రూపాయలు కూలి ఇవ్వాలని వివిధ డిమాండ్లతో ఈ సదస్సు జరుగును కావున వ్యవసాయ కూలీలు భూములు సాగు చేసుకుని పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్న సాగులో ఉన్న పేద వ్యవసాయ కూలీలు అందరూ తప్పక హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని సదస్సు కరపత్రాలు గోరంట్ల మండలంలో విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మీసాల వేమయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల సేకర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ సిహెచ్ కోటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ బి కేశవరెడ్డి తదితరులు హాజరవుతారు ఈ కార్యక్రమంలో గోరంట్ల మండలం సిపిఐ పార్టీ నాయకులు నార్సింపల్లి కృష్ణప్ప, ఆంజనేయులు, మల్లికార్జున రామాంజనేయులు తిమ్మయ్య వెంకటేశులు మనోర కుమారు తదితరులు పాల్గొన్నారు

బలిజలకు మూడు చైర్మన్ పదవులు కేటాయించాలి

.....కాపునాడు జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్



ధర్మవరం అక్టోబర్ 9 సీమ వార్త సాయంత్రం. శ్రీ సత్యసాయి జిల్లాలో బలిజలకు మూడు చైర్మన్ పదవులు కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని కాపునాడు జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంలో బలిజలు ముఖ్య పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాయలసీమలో బలిజలు గణనీయమైన జనాభా ఉన్నప్పటికీ, 52 అసెంబ్లీ స్థానాలకు గాను బలిజలకు కేవలం తిరుపతి అసెంబ్లీ స్థానం మాత్రమే దక్కిందని ఆయన అన్నారు.రాయలసీమలో బలిజల వెనుకబాటుతనాన్ని పరిగణనలోకి తీసుకుని హిందూపురం, ధర్మవరం, పుట్టపర్తి ప్రాంతాలకు సంబంధించిన చైర్మన్ పదవులను బలిజలకు కేటాయించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు. బలిజలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైతే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, మంత్రి శ్రీ నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ తదితరులను కలిసి తమ సమస్యలను వివరిస్తామని ఇటికింటి మహేష్ తెలిపారు. బలిజలకు తగిన ప్రాతినిధ్యం కల్పించి, శ్రీ సత్యసాయి జిల్లాలో మూడు చైర్మన్ పదవులు కేటాయించాలని ఆయన మరోసారి ప్రభుత్వాన్ని కోరారు.

పారిశ్రామిక హబ్‌గా హిందూపురం అభివృద్ధి: ఎంపీ పార్థసారథి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలన్న ఎంపీ





సోమందేపల్లి అక్టోబర్ 9 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని పందిపర్తి గ్రామంలో శుక్రవారం హిందూపురం పార్లమెంటు సభ్యుడు బీకే.పార్థసారథిపందిపర్తి గ్రామంలో హెచ్ఎం ఎస్ఎస్ బ్రాంచ్ కెనాల్ నీటి ప్రవాహ సామర్థ్యాన్ని 408 క్యూసెక్కుల నుంచి 642 క్యూసెక్కులకు పెంచే పనులకు రూ “790 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులను మంత్రి సవితమ్మతో పాటు ఎంపీ బీకే పార్థసారథి శ్రీకారం చుట్టారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ హిందూపురం పార్లమెంట్ పరిధిని పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామని ఎంపీ పేర్కొన్నారు.పారిశ్రామిక సంస్థలను తీసుకొచ్చి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.పెనుకొండలో కియా ఫ్యాక్టరీతో పాటు దాని అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు కావడం ప్రాంతానికి ఎంతో మేలు చేకూరుస్తుందని పేర్కొన్నారు.పుట్టపర్తి ప్రాంతానికి యుద్ధ విమానాల తయారీకి సంబంధించిన పరిశ్రమలను తీసుకురావడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధితో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.హిందూపురం పార్లమెంట్ పరిధిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల్లో విజయం సాధించాలని, అన్ని స్థానాలను కైవసం చేసుకునే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వర్ధంతి సందర్భంగా అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి అక్టోబర్ 09 సీమ వార్త సాయంకాలం యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అలాగే ఆశ్ర మంలో దేవిశెట్టి విశ్వనాథ్ మూడవ వర్ధంతి సందర్భంగా భార్య అనురాధ వారి కూతుర్లు అల్లుళ్లు మనవాళ్లు మనవరాలు అగాపే వృద్ధాశ్రమంలో విందు భోజనం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు అంతకన్నా ముందుగా 50 మందికి టవాళ్లు బిస్కెట్ ప్యాకెట్లు తాంబూలం అందించి వారి ఆశీర్వాదం పొందడం జరిగింది ఆశ్రమ ఫౌండర్ ఫాస్టర్ సాల్మన్ ఆదిత్య పవన్ మత్తయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఫ్రైడే డ్రైడే పై అవగాహన ర్యాలీ



సోమందేపల్లి అక్టోబర్ 9 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి లక్ష్మానాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలించి రక్త పరీక్షల వివరాలను మరియు మలేరియా డెంగ్యూ కేసుల వివరాలను ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించాలని దోమ లార్వాలను గుర్తించి వాటిని తొలగించాలని అలాగే ఇంటింటి సర్వే నిర్వహించి జ్వరం కేసులను గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించాలని నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలను గుర్తించి ఫ్రైడే ఫ్రైడే యాప్ నందు చూపించి తద్వారా సచివాలయ కార్యదర్శి ద్వారా తొలగింప చేయాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి ఓంకార్ ఆధ్వర్యంలో ఫ్రైడే ఫ్రైడే పై అవగాహన ర్యాలీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వర్లు పార్వతమ్మ పర్యవేక్షకులు రవీంద్ర శ్యామలమ్మ వైద్య సిబ్బంది షాజహాన్ రాజశేఖర్ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు.



కదిరి అక్టోబర్ 9 సీమ వార్త సాయంత్రం. కదిరి డిపో ఆవరణంలో శుక్రవారం ఆర్టీసీ ఉద్యోగులకు ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు ఎస్ టి ఐ పెద్దన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా హిందూపురం ఏపీఎస్ఆర్టీసీ ప్రధాన ఆస్పత్రి వైద్య అధికారిణి అపర్ణ హాజరై అవగాహన కల్పించారు. డైట్, ఆహార నియమాల గురించి ఆమె సందర్భంగా వివరించారు. ఉద్యోగులు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కదిరి డిపో ఉద్యోగులతో పాటు అధికారులు ఉత్తన్న, బిజీ నాయక్, నబి రసూల్, వెంకటప్ప సెక్యూరిటీ వింగ్ ఇన్చార్జ్ రామలింగేశ్వర, ఏడీసీలు తదితరులు పాల్గొన్నారు.ఇది ఇలా ఉండగా కదిరి డిపోలో నూతనంగా ఎంపికైన బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో వైద్యాధికారిణి అపర్ణ గారికి ఘనంగా సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పులగం పల్లి శంకరప్ప, సలహాదారులు1 జీ. రామకృష్ణ, వెంకటప్ప, కోశాధికారి కే హరికుమార్, సహాయ కార్యదర్శి రామ్మోహన్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లికార్జున, బీసీ నాయకులు దూలం ఆంజనేయులు, వీరనారాయణ, దబురువలపల్లి అంజి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శంకరప్ప మాట్లాడుతూ కదిరి డిపోలో అధిక సంఖ్యలో బీసీ ఉద్యోగులు ఉన్నారని వారికి సహాయ సహకారాలు అందించాలని వైద్యాధికారిణి అపర్ణ గారిని కోరారు. ఉద్యోగులకు వైద్య పరంగా ఎలాంటి సహాయ సహకారలు అయినాఅందజేస్తామని ఆమె వివరించారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం - జేసీ అష్మిత్ రెడ్డి ప్రజా దర్బార్ కు విశేష స్పందన



తాడిపత్రి అక్టోబర్ 09 సాయంకాలం (సీమ వార్త): ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే లక్ష్యంగా తాడిపత్రి శాసనసభ్యుడు జేసీ అష్మిత్ రెడ్డి శుక్రవారం తాడిపత్రి పట్టణం సంజీవ్ నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను ఎమ్మెల్యే కి విన్నవించుకున్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే , ప్రతి అర్జీని స్వయంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి సమస్యకు సత్వర పరిష్కారం చూపేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం ద్వారా ప్రజా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు , కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడదతో విసిగిపోయిన స్థానికులు.





పావగడ, అక్టోబర్ 9: సీమ వార్త సాయంత్రం. పావగడ: పట్టణంలోని బాపూజీ సర్కిల్ సమీపంలోని ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ పరిసరాల్లో వీధి కుక్కల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు.ఆలయం ఎదుట ఉన్న ఇళ్ల ముందు పగటి పూటే 10 నుంచి 20 కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయని, రాత్రి వేళ ఇళ్ల ముందే పడుకుంటున్నాయని స్థానికుడు ప్రశాంత్ పి.జి. తెలిపారు. పురపాలక కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఇలాంటి పరిస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కుక్కల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో పిల్లలు, మహిళలు భయంతోనే నడవాల్సి వస్తోందన్నారు. రాత్రి వేళ ఒంటరిగా బయటకు రావాలంటేనే భయపడుతున్నారని, ఉదయం వాకింగ్ కు వెళ్లేందుకు వృద్ధులు కూడా జంకుతున్నారని చెప్పారు.రాత్రి కాగానే గుంపుగా చేరే కుక్కలు రోడ్డుపైనే కూర్చుని, ఎవరైనా వస్తే ఒక్కసారిగా మొరుగుతూ వెంటపడుతున్నాయని, ఒంటరిగా వచ్చే వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ఉన్నవారు మొబైల్ ద్వారా ఇంట్లో వారిని పిలిపించుకునే పరిస్థితి నెలకొందన్నారు.వెంటనే పురపాలక అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రి లో నారాయణ సేవ.

గర్భవతులకు పౌష్టికాహార భోజనం పంపిణీ.

జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.



గోరంట్ల అక్టోబర్ 9 సీమ వార్త సాయంత్రం. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి ఆశీస్సులతో, ప్రతి నెలా నిర్వహించే నారాయణ సేవలో భాగంగా శుక్రవారం గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నారాయణ సేవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సేవా కార్యక్రమంలో డా. సత్యనా రాయణ పాల్గొని తమ సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో శ్రీ సత్య సాయి బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి బాబా కీర్తనలు ఆలపించారు. “మానవ సేవే మాధవ సేవ” అనే భగవాన్ బాబా వారి దివ్య సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, అవసరమైన వారికి ప్రేమతో, ఆప్యాయతతో సేవ చేయడం మనందరి అదృష్టం అని జిల్లా మహిళా సేవాదళ్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు సునీత, రత్న,విజయమ్మ,లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ.54.57 లక్షలతో నిర్మించిన తాగునీటి ట్యాంక్ ప్రారంభించిన మంత్రి



సోమందేపల్లి అక్టోబర్ 9 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని పందిపర్తి గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ” 54.57 లక్షల నిధులతో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించారు. 60 వేల లీటర్ల సామర్థ్యం గల ఈ ట్యాంక్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ ప్రారంభించారు.ఈ ట్యాంక్ ద్వారా గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపడనుంది.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, జనసేన మండల నాయకులు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో తాగునీటి సదుపాయం అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటి ముందున్న స్కూటీ చోరీ.

పావగడ, అక్టోబర్ 9: సీమ వార్త సాయంత్రం. పావగడ: పట్టణంలోని టి.ఎన్.పేటలోని నారాయణరెడ్డి లేఅవుట్ లో ఇంటి ముందు నిలిపిన స్కూటీ చోరీకి గురైంది. నారాయణరెడ్డి లేఅవుట్ కు చెందిన సునందా అనే మహిళ సెప్టెంబర్ 20వ తేదీ రాత్రి తన స్కూటీని ఇంటి ముందు నిలిపి నిద్రించారు. ఉదయం లేచి చూసేసరికి స్కూటీ కనిపించలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పావగడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది..

ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గాదేవి అమ్మవారు, వీరభద్ర స్వామివారు



లేపాక్షి అక్టోబర్ 9 సీమ వార్త సాయంకాలం: శరన్నవరాత్రి వేడుకలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ప్రపంచ ప్రఖ్యాత లేపాక్షి ఆలయం చారిత్రక వైభవానికి, అద్భుత శిల్పకళా సంపదకు, ఆధ్యాత్మిక ప్రాశస్త్యానికి ప్రతీకగా నిలిచిన ప్రపంచ ప్రఖ్యాత లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం భక్తులకు దుర్గాదేవి అమ్మవారు, వీరభద్ర స్వామివారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. దివ్యమంగళ స్వరూపాల్లో కొలువుదీరిన అమ్మవారు, స్వామివారినిఎ దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించడంతో ఆలయ ప్రాంగణం భక్తి భావంతో కళకళలాడింది. శుక్రవారం అమ్మవారి దర్శనం విశేష ఫలప్రదమని విశ్వసించే భక్తులు ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గాదేవి అమ్మవారి కరుణాకటాక్షాలు, వీరభద్ర స్వామివారి అనుగ్రహం తమ కుటుంబాలపై ఉండాలని ప్రార్థించారు.

భక్తుల రాకతో ఆలయ పరిసరాల్లో సందడి

లేపాక్షి ఆలయం కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, భారతీయ శిల్పకళా వైభవానికి ప్రపంచస్థాయి గుర్తింపును తెచ్చిన చారిత్రక క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఇలాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో శరన్నవరాత్రి వేడుకలు భక్తుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ప్రత్యేక అలంకారంలో అమ్మవారు, స్వామివారి దర్శనం భక్తులకు కనుల పండువగా నిలిచింది. ఆలయానికి వచ్చిన భక్తులు ప్రశాంత వాతావరణంలో దైవదర్శనం చేసుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

టిడిపి మండల కన్వీనర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

మడకశిర అక్టోబర్ 9 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని ఆ గలీ మండల కన్వీనర్ తిప్పేస్వామికి శుక్రవారం ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఆ గల్లీ మండల కేంద్రంలో మాజీ జడ్పిటిసి ఉమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు హెచ్ గోవిందప్ప, టిడిపి నాయకులు రఘు, రాజు, గోవింద్ రాజు తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881